## కథ

**హైదరాబాదు సంజీవరెడ్డినగర్, రాత్రి ఎనిమిది గంటలు దాటింది. అది ఓ సుందరంగా తీర్చిదిద్దిన సైబర్ కేఫ్, మల్టీనేషనల్ కంపెనీని తలపించేలా ఇంటీరియర్ చేసి ఉంది.**

రిసెప్షన్ పక్కన ఓ టాటా టెలీ పబ్లిక్ ఫోను దాని ప్రక్క నుండి పార్టీషన్ చేయబడిన చిన్న చిన్న కాబిన్లు, ఎక్కడ నుంచో లీలగా వినిపించే లైట్ మ్యూజిక్ అక్కడకు వెళ్ళిన తరువాత కాలగమనం ఆగిపోయినట్లు ఎంతసేపున్నా అప్పుడే అక్కడకొచ్చిన ఫీలింగ్ కలుగుతుంది.

అక్కడున్నవాళ్ళందరూ ఎవరి పనిలో వాళ్ళు నిమగ్నమై ప్రపంచాన్నంతటినీ కళ్ళెదురుగా చూస్తున్నట్లు విర్చ్యువల్‌వరల్డ్‌లో వున్నారు. కేఫ్‌లోని నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ కీ బోర్డు టపటపలు వినిపిస్తున్నాయ్- ఓ అయిదు నిముషాల తరువాత ఎక్కడి నుండో ఓ అమ్మాయి స్వరం.

''అంటే నీ ఉద్దేశ్యం ఏంటి నా సంగతి నేను చూసుకోవాలా?'' కొంచెం పెద్దగా వినిపించింది.

ఒక్కసారి కీబోర్డు టపటపలు ఆగిపోయాయి. అక్కడున్న అందరి దృష్టి ఆ గొంతు వినిపించిన వైపు మళ్ళింది, ఇంతలో మళ్ళీ-

''ఒరే నా జీవితంతో ఆడుకోకురా నీకు దణ్ణం పెడతా'' ఈసారి ఆ అమ్మాయి ఏడుస్తోందని స్పష్టంగా తెలుస్తోంది.

అక్కడున్న అందరికీ ఆ ఒక్క మాటతో విషయమంతా అర్థమయినట్లు మళ్ళీ ఎవరి పనిలోకి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆ అమ్మాయి తన ఎడమ చేతిలోని ఫోనును కుడిచేతికందించి.. ఎడమచేత్తో తలపట్టుకుని ఏడుస్తూ మాట్లాడుతోంది. ఇప్పుడామె మాట్లాడేది అందరికీ వినిపిస్తుంది-నాకయితే ఎక్కడో విన్న గొంతులా అనిపిస్తోంది.

''ప్లీజ్ నాకన్యాయం చేయొద్దు, ఇప్పు నేనేమన్నా అయితే దానిక్కారణం నువ్వే''

''....''

''నేన్నిన్ను బెదిరించడం లేదు ప్రతిమాలుకుంటున్నా..''


''....''

''మా ఇంట్లో వాళ్ళకు నా ముఖమెలా చూపించాలి?''

''....''

పక్క కాబిన్లో నుండి ''యింతకు ముందు వరకూ ఎలా చూపించావో ఇప్పుడూ అంతే, వాడితో తిరిగినప్పుడు గుర్తురాలేదమ్మా ఇంట్లో వాళ్ళు'' చాలా చిన్నగా గొణుగుతున్నట్లు అన్నా, అతని మాటలు చాలా స్పష్టంగా వినిపించాయి నాకు, బహుశా ఆ అమ్మాయి యితనికి తెలుసేమో? తెలియకపోయినా ఆశ్చర్యం లేదు ఎందుకంటే ఇలా ఏడిచే వాళ్ళు ఈమధ్యకాలంలో ఎక్కువగానే కనిపిస్తున్నారు. పబ్లిక్ ఫోనుల దగ్గర. అయినా నాకెందుకీ విషయాలన్నీ, నా పని నేను చూసుకోక అనుకుంటూ నా పనిలో నిమగ్నమయ్యా కానీ కాన్సంట్రేషన్ కుదరడం లేదు కారణం.

అమ్మాయి గొంతు యింకా పెద్దదైంది. ఓ వైపు ఏడుస్తూ..మరోవైపు ప్రాధేయపడుతోంది.



అప్పుడప్పుడూ పెద్ద పెద్దగా తిడుతోంది. చివరకు ఏడుపు, వెక్కిళ్లే మిగిలాయి.

''ఒరేయ్ బాస్టర్డ్ నేనెంత మొత్తుకున్నా వినకుండా నన్ను నాశనం చేశావ్. యిప్పుడు పెళ్ళి విషయానికొచ్చేటప్పటికి మా అమ్మా నాన్నా ఒప్పుకోవడం లేదంటున్నావ్. వాళ్ళ అంగీకారంతోనే నన్ను తల్లిని చేశావా..''

అప్పటి వరకూ విషయం అర్థం కాని వాళ్ళెవరైనా ఉంటే వాళ్ళకి ఇప్పుడర్థమయింది ఆ అమ్మాయెలా ఏందుకేడుస్తుందో. వెంటనే ఆమెవరో ఎలా ఉంటుందో అని తెలుసుకోవాలన్న ఉత్సాహం కలిగింది. వెంటనే లేచి వెళ్ళి ఆ పక్కన ఉన్న రెండో ఫోను తీసుకుని నా నంబరుకు నేనే డయల్ చేయడం మొదలుపెట్టి లోపల కాబిన్లో ఉన్న ఆమె ముఖం చూసేందుకు ప్రయత్నిస్తున్నా.

లాభం లేదు ఆమె అటువైపు తిరిగి తల వొంచుకుని మాట్లాడుతోంది. ఇంతకీ ఈ కాల్ ఎక్కడికై వుంటుందబ్బా- ఒక్కసారి నా చూపు డిస్ప్లేయర్‌పై పడింది లోకల్ కాల్. ఓ రెండు నిముషాల తరువాత ఆమె ఇటువైపు తిరిగింది- సంధ్య.

★ ★ ★

సంవత్సరం క్రితం వరకూ కాంపస్ మొత్తాన్ని ఓ ఊపు ఊపేసిన సంధ్య ఈరోజిలా చేతకాని దానిలా ఏడవడం నమ్మలేకపోతున్నా.

కాలేజీలో సీనియర్స్, బాచ్‌మేట్స్ చివరకు జూనియర్లు కూడా ఆమె చూపు తగిలితే చాలనుకుని ఆమె చుట్టూ ప్రదక్షిణలు చేసిన వాళ్ళే. అందరూ మనసులో ఒక్కసారయినా సంధ్య నా పక్కనుంటే ఎలా వుంటుందో అని కలలు కన్నవాళ్ళే కానీ ఎవరూ ఆమె ప్రేమను పొందడానికి అర్హులు కాలేకపోయారు. వాళ్ళల్లో నేనూ ఒకడిని- అప్పటిలో ప్రేమ అంటే ఆమెకు గిట్టదు. చదవాలి, మంచి ఉద్యోగం చేయాలి, సమాజానికి ఉపయోగపడాలి అంటూ తెగ లెక్చర్లిచ్చేది- అలాంటిది ఈరోజిల్లా తయారయిందంటే ఏదో బలమైన కారణమే ఉండి ఉండాలి.

కోర్స్ అయిపోయి హైదరాబాదు వచ్చిన కొత్తలో ఒకసారి ఈ పక్కనే ఉన్న బస్‌స్టాపులో వందనతో కనిపించింది. ఇక్కడే ఏదో వర్కింగ్ ఉమన్స్ హాస్టల్‌లో ఉంటున్నట్లు చెప్పింది. ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇలా కనిపించింది.

★ ★ ★

''ఏంటే ఆరు గంటలకల్లా చాటింగ్‌కి వస్తానన్నాడు, ఆరున్నరవుతుంది యింకా రాలేదు..'' ముఖంలో కొంచెం ఆందోళనతో పక్కనున్న వందనతో అంది సంధ్య.

''ఎవరే?'' ప్రశ్నించింది వందన.

''నీకు పరిచయం చేయడానికే నిన్నీ రోజు తీసుకొచ్చా..''

''పరిచయమా..ఎవరితోనే?''

''నా బాయ్ ఫ్రెండ్తో..''

చాలా ఆశ్చర్యంగా ముఖం పెట్టి ''ఎవరే నాకు తెలియకుండా నీ బాయ్‌ఫ్రెండ్'' అడిగింది.

''సారీనే ఇన్నాళ్లూ నీకు చెప్పకుండా దాచాను.''

''ఈ సారీలు తరువాత ముందతనెవరో చెప్పు'' కొంచెం కోపంగా అడిగింది.

''కోప్పడకే నీకు చెప్పకుండా దాయడం తప్పే..కానీ తప్పలేదే?''

''సంధ్యా..నన్ను విసిగించకుండా అతనెవరో చెప్పవే'' మొఖమదోలా పెట్టి అడిగింది.


''అతనెవరో నాకూ తెలియదు''

ఆశ్చర్యంగా మొఖం పెట్టి ''తెలియకుండా..ప్రేమించావా?'' ప్రశ్నించింది.

''తెలియకుండా అంటే మనిషే తెలియదుకాని, అతని గురించి అన్నీ తెలుసు''

''ఏంటే ఈ అర్థం లేని మాటలు''

''నిజమే, మూడు నెలల క్రితం ఓ రోజు-నేను ప్రస్తుతం జాబ్ చేస్తున్న కంపెనీకి పంపేందుకు సైబర్ కేఫ్‌లో నా రెజ్యూం ప్రిపేర్చేసుకుంటూ-నా మెసెంజరు ఓపెను చేసిపెట్టా, ఎప్పటిలానే ఎవరో హాయ్ అంటూ మెసేజ్ పంపారు, యిదీ ఎప్పుడూ ఉండేదే కదా అని నా పని నేను చేసుకుంటూ ఉన్నా, అవతలి వ్యక్తి పదే పదే మెసేజ్ పంపిస్తూ వుండడంతో ఎవరా అని ప్రొఫైల్ చూశా, ఎవరో హైదరాబాదీ. సరే మనదేం పోతుందిలే అని



'హాయ్' అని రిప్లై ఇచ్చ . తరువాత తన పేరు వర్మ అని ఇక్కడే సాఫ్ట్వే యింజనీరుగా జాబ్ చేస్తున్నానని చెప్పి ప్రస్తు ం బోరు కొడుతుంది నాతో మాట్లాడ్డానికేమీ భ్యంతరం లేదు కదా అని అడిగాడు. నాకూ ంచెం సేపు టైంపాసవు తుందని సరే అన్నా, టల మధ్య ప్రస్తుతం నేను జాబ్కోసం రెజ్యూ ం పంపిస్తున్నానని చెప్పా. అతను ఎంతో నమ్మకం 'నీకీ ఉద్యోగం తప్ప కుండా వస్తుందని' చెప్పా డు. ఆ తరువాత అతనన్నట్లే నాకీ జాబ్ ంది. జాబ్ వచ్చిన తరువాత విషయం అతనికి చెప్పాలని ప్రతిరోజూ అతనికోసం చాటిం గ్‌లో ఎదురుచూశా.

ఓ వారం తరువాత నా రీక్షణ ఫలించింది. ఆ రోజు నుండి ప్రతిరోజు చాటింగ్‌లో కలుసుకుం టున్నాం. బోలెడు వి యాలు మాట్లాడుకుం టున్నాం. నాకు తెలియ కుండానే నేనతన్ని ప్రేమి స్తున్నా'' చెప్పింది మధ్య మధ్యలో అతని నుంచి ఏమయినా మెసేజ్ వచ్చి దేమో అని స్క్రీను వైపు చూస్తూ.

అప్పటివరకూ ఏమీ మాట్లాడకుండా చెప్పే దంతా శ్రద్ధగా విన్న వంద నోరు తెరిచింది. ''నీది ప్రేమకాదే పిచ్చి, ఎవరో ముక్కూ మొఖం తెలి యని వ్యక్తి, రోజూ ఏ చాటింగ్ చేస్తున్నాడని అతన్ని ప్రేమించడమేనా అతనెవరో, ఎలాంటి వాడో తెలుసుకోవాల్సిన వసరం లేదా?'' ప్రశ్నిం చింది.

''లేదని నేననలేదుకదా. అన్నం ఉడికిందీ లేనిదీ తెలియాలంటే ప్రతి మె కూ పట్టి చూడాల్సిన అవసరం లేదే. నీకు తె సు నేనెలాంటిదాన్నో, ఎంతోమంది నా వెంటపడ్డా ఏనాడూ నేను చలించ లేదు. నామటుకు ప్రేమ అనేది హృదయాంతరా లలో పుట్టే ఓ అలజడి, ది ఎప్పుడు ఎలా పుడు తుందో ఎవరికీ తెలియ ు, మనిషి అందంగా ఉన్నాడా లేదా అని చూసి మాత్రమే ప్రేమిస్తానంటే అది ప్రేమనిపించుకోదు, అతనెలా ఉన్నా నాకనవ సరం, అతని మనసు నా ు నచ్చింది. అతనితో చాట్ చేస్తుంటే నాకు టైం తెలియడం లేదు, నన్ను నేను మరచిపోతున్నా, నాలో ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. అతను నా గురిం ఏమాలోచిస్తున్నాడో నాకు తెలియదు కానీ నేను మాత్రం అతన్ని ప్రేమి స్తున్నా''

''ఏదయినా చెప్పడం ాలా తేలిక. అందు లోనూ దూరంగా ఉన్నప్పుడు మరీ తేలిగ్గా మన గురించి ఎన్నైనా చెప్పుకోచ్చు. ఎదుటి వ్యక్తిని నమ్మించొచ్చు'' అని ఒక్క క్షణం ఆగి ''నేన్నీమీద కోపంతోనో ఈర్ష్యతోనో చెప్పడం లేదు, ఐదు సంవత్సరాల నుండి ఇద్దరం కలిసి ఉంటున్నాం నీ గురించి నాకు తెలుసు, నా గురించీ నీకు తెలుసు, రేపే దైనా జరిగి నువ్వు బాధపడకూడదనే నేను చెప్పేది. ఎవరో తెలియని వ్యక్తిని అతను పంపే అక్షరాలను చూసి ప్రేమించానను కోవడం ఏమీ తెలియని మూర్ఖులు, మంచి చెడ్డ ఆలోంచించలేని పసి పిల్లలు చేసేపని. నువ్వు చదివే ఉంటావ్ ఆ మధ్య పేపరులో వచ్చిన వార్త ఓ పదమూడేళ్ళమ్మాయి తను చాట్ చేసే ఫ్రెండ్‌ని కలిసేందుకు పూనా వెళ్లిందని, అమ్మాయి వెళ్ళిన విషయమే రాశారుకానీ ఆ తరువాత ఏమైందనేది ఎవరికీ తెలియదు. అమ్మాయంటే ఏదో తెలిసీ తెలియని వయసు'' అని మాట్లాడ్డం ఆపి ''సారీ కొంచెం ఎమోషనల్‌గా మాట్లాడా'' చెబుతున్న వందన మాటలకడ్డు తగులుతూ.

''నువ్వెన్నయినా అను అతనందరిలాంటి వాడు కాదు అమ్మాయి కనిపించగానే, మాట్లాడకనే ప్రేమిస్తున్నానని చెప్పి, అక్కడికి రా ఇక్కడికి రా అని తన వెంట తిప్పుకోవడం.. ఇలాంటివన్నీ అతనికి నచ్చవు, అతనికంటూ కొన్ని ఆదర్శాలున్నాయి.''

''ఇప్పుడే చెప్పానుకదే, దూరంగా ఉన్నప్పుడెన్నయినా చెప్పొచ్చని..''

తనకు మెసేజ్ రావడంతో ''అతను లైన్‌లోకొచ్చాడే'' అని చెప్పి ''మిగిలిన విషయాలు మనం తరువాత మాట్లాడుకుందాం'' అని తన పనిలో లీనమయిపోయింది.

ఓ గంట తరువాత కేఫ్ నుండి బయటకు నడిచారిద్దరూ.

''సంధ్యా, ఏంటే నువ్వు చేస్తుంది. నీ ఆలోచనలేమయ్యాయే?'' ముఖమదోలా పెట్టి అడిగింది వందన.

''ఈ విషయం గురించి నువ్వెందుకింతలా ఆలోచిస్తున్నావో నాకర్థమవడంలేదే, చెపుతున్నాను కదా అతను మంచివాడని.''

''మంచోడని ఎలా చెప్పగలవు నువ్వు?'' రెట్టించింది.

''...''

''సమాధానం నీ దగ్గర లేదు కదూ?''

''ఎందుకు లేదు, ఈరోజు నువ్వు చూశావుకదా అతను చెప్పింది కంప్యూటర్ స్క్రీను పైన ఓ వారం రోజుల్లో మేము కలవబోతున్నాం, కాదు మనం అతన్ని కలవబోతున్నాం ఆ తరువాత నువ్వూహించింది తప్పు అని నీ నోటితో నువ్వే చెపుతావ్ సరేనా''

''సరే నా ఊహ తప్పే కావచ్చు కానీ నువ్వు మాత్రం జాగ్రత్తగా ఆలోచించి అడుగు వెయ్యి'' నిదానంగా హెచ్చరిస్తున్నట్లు చెప్పింది.

వారం గడిచింది, సంధ్య వర్మని కలిసే రోజొచ్చింది, కానీ సమయానికి వందన ఊర్లో లేదు. వాళ్ళమ్మకు ఆరోగ్యం బాగాలేదని ఊరెళ్ళింది. సంధ్య మనసు ఎంతో సంతోషంగా ఉన్నా ఏ మూలో ఈ టైంలో వందన లేనందుకు కొంచెం బాధగా కూడా ఉంది.

మొదటిసారి వర్మను చూసింది. తనూహించిన దానికన్నా చాలా హాండ్సమ్‌గా ఉన్నాడు. మొదటి పరిచయంలో ఏదో ముక్తసరి మాటల తరువాత వెళ్తూ వెళ్తూ తన సెల్‌ఫోను నంబరిచ్చాడు వర్మ.

**కె.యస్.వరప్రసాద్**

హాస్టల్‌కు వెళ్ళిందే కానీ మనసు వశంలో లేదు, ఒకసారి ఫోను చేసి మాట్లాడితే? ఏమన్నా అనుకుంటాడేమో, యింతకీ నన్ను ప్రేమిస్తున్నాడా? తెలుసుకోవడం ఎలా? ఎన్నో ఆలోచనలతో నిదురపట్టలేదు, మరుసటిరోజు ఉదయం పదు గంటలకు ఫోను చేసి ''గుడ్మార్నింగ్'' చెప్పింది. నిన్న కలిసి ఏమీ మాట్లాడుకోనందుకు ఈరోజు మళ్ళీ కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

మొదటిసారి కలిసినప్పటిలా జంకులేదు-చాలా విషయాలు మాట్లాడుకున్నారు. వర్మ వెళ్తూ వెళ్తూ బైక్ కవర్‌లో నుంచి ఓ రెడ్‌రోజ్ తీసి సంధ్యకిచ్చాడు. ఆమె ముఖంలో ఆనందం..చెప్పలేని ఆనందం.

ఆఫీసు అయిపోయే టైంకి వర్మ వచ్చి పికప్ చేసుకుని..ఇద్దరూ అలా వెళ్ళి పార్కులో ఓ గంట కబుర్లు చెప్పుకుని తరువాత సంధ్యను హాస్టల్‌లో డ్రాప్ చేసి వెళ్ళడం వర్మ రోజులో భాగమయింది.

★ ★ ★

ఆ ఆరోజు ఆదివారం, సంధ్యను తన రూంకి ఆహ్వానించాడు వర్మ, మొదట్లో కొంచెం సంశయించినా అతని ఆహ్వానాన్ని మన్నించింది.

వర్మ తన రూంమేట్‌ని పరిచయం చేశాడు. ఆరోజు సంధ్య చేతివంట రుచి చూపించింది, సాయంత్రం వరకూ కబుర్లు చెప్పుకుని తరువాత సినిమా చూసి సంధ్యను హాస్టల్‌లో డ్రాప్ చేసి రూంకి వెళ్ళాడు.

రూంలో వందనను చూసిన సంధ్య ఎగిరి గంతేసింది, చాలాకాలం తరువాత వందన రావడంతో సంధ్యలో కొత్త ఉత్సాహం వొచ్చింది.

వందనకు జరిగినవన్నీ చెప్పింది సంధ్య, ఉదయం నుండి యిప్పటివరకూ తన రూంలో ఆ తరువాత సినిమా థియేటర్లో తన పక్కనే ఉన్నా కనీసం టచ్ కూడా చేయలేదంటే అతనెంత మంచివాడో ఆలోచించమంది.

అప్పుడప్పుడూ సంధ్య వర్మ రూంకెళ్తూ వుంది. ఎప్పుడూ చూసే రూమే అయినా ఆ రోజెందుకో కొంచెం కొత్తగా అనిపించింది. ఎప్పుడొచ్చినా వర్మ ఫ్రెండ్స్ ఎవరో ఒకరుండేవాళ్ళు లేదంటే వచ్చి వెళ్తూ వుండేవాళ్ళు అలాంటిది నేనొచ్చి అరగంట వుతున్నా ఎవరూ రాలేదు.

ఇద్దరూ పక్క పక్కన కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

అనుకోకుండా వర్మ చేయి తన చేతిని పట్టుకోవడంతో కొంచెం షాకయ్యింది. అలా పట్టుకున్న చేతిని మెల్లగా పైకి తీసుకుని చేతిపై చిన్నగా ముద్దిచ్చాడు.

ఊహించని సంఘటనతో వెన్నులో నుండి వణుకు పుట్టుకొచ్చింది సంధ్యకు. తన చేతిని విడిపించుకోని మౌనంగా కూర్చుని జరిగిన దాని గురించి ఆలోచిస్తూ ఉంది.

సంధ్యకు దగ్గరగా జరిగాడు వర్మ. అంతలోనే అయోమయం, ఏం జరుగుతుందో ఆమెకర్థం కాలేదు, ఊపిరి బిగబట్టింది. తన రెండు చేతులతో సంధ్య భుజం పట్టుకుని తనవైపు తిప్పుకుని ఆమె తలని కొద్దిగా వెనక్కి వంచి పెదవులపై తన పెదవుల్ని ప్రేమకంతో అదిమి, తడిచేసి, మునిపంట కొరికి గాఢంగా ముద్దుపెట్టాడు. సర్వ శక్తుల్ని పంచప్రాణాల్ని లాగేసే ముద్దు స్వర్గానికి తీసుకుపోయి, నక్షత్రలోకం చూపించి, పువ్వుల్లో అప్పుడే పుడుతున్న తేనె త్రాగించిందా ముద్దు-

మరుక్షణంలో ఆమె పూర్తిగా వివశురాలయిపోయింది. అతని చేతుల్లోంచి పూలచెండులా జారిపోయింది.

ఒకసారి చేసినా వందసార్లు చేసినా తప్పు ఒక్కటే, శిక్ష ఒక్కటే. ఎటూ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం కదా అని క్షణికమయిన సుఖం కోసం రాజీపడింది.

అన్నీ చెప్పే సంధ్య ఈ విషయాన్ని మాత్రం వందన దగ్గర దాచింది.

ఇంటికి వెళ్ళి మన విషయం పెద్దవాళ్ళతో చెప్పి పెళ్ళికి ఒప్పించి వస్తానని చెప్పి బయలుదేరాడు.

పదిహేను రోజులు దాటింది, అతన్నుండి ఏ విధమయిన సమాచారం లేదు, సెల్‌కు ఫోను చేస్తే లైను కలవడం లేదు, ఇక లాభం లేదని అతని రూంకి వెళ్ళింది.

అక్కడ టులెట్ బోర్డు చూసి షాక్‌తింది, అతను చెప్పిన కంపెనీకి వెళ్ళి విచారిస్తే ఆ పేరుతో అక్కడెవరూ లేరనడంతో మొదటిసారి భయపడింది. మొదటిసారి వర్మపై అనుమానం కలిగింది అతనూ అందరిలాంటివాడేనా అని.

ఇక అతన్ని పట్టుకోవడం కష్టమా? తనలో తాను ఆలోచించుకుంటూ, అతన్ని కనిపెట్టేందుకు సంధ్య దగ్గరున్న ఒకే ఒక్క ఆధారమైన సెల్ నంబర్ గురించి విచారించింది.

అది ప్రీ పెయిడ్ కార్డ్. ప్రీ పెయిడ్ కార్డ్ సబ్‌స్క్రయిబర్ ఇన్ఫర్మేషన్ ఏమీ వాళ్ళ దగ్గర ఉండదని చెప్పడంతో ఒక్కసారి తనున్న చోట భూమి కంపించింది. వళ్ళంతా చెమటలు పట్టాయి. ఒక్క క్షణం మెదడు మొద్దుబారిపోయినట్లనిపించి ఆలోచనలు స్తంభించిపోయాయి. నిరుత్సాహం, నిస్సహాయత..ఇక అతన్ని పట్టుకునే అవకాశమే లేదా అని కుమిలి కుమిలి ఏడ్చింది.

చివరి ఆశా, ఫోను కనిపించిన ప్రతిసారీ తన దగ్గరున్న సెల్ నంబరుకు డయల్ చేస్తూ ఉంది.

నెల గడిచింది. ఫోను రింగయింది, అతను చెప్పేది వింటూ ఆమె తన చుట్టుపక్కలను మరచిపోయింది. ఏడిచింది. బతిమాలింది, బెదిరించింది. ఎన్ని చేసినా ఫలితం శూన్యం.

★ ★ ★

కళ్ళు తుడుచుకుంటూ ఫోను క్రెడిల్ చేసి కాబిన్‌లో నుండి బయటికి వస్తూ నన్ను చూసి కూడా చూడనట్లు బిల్ పే చేసి బయలుదేరింది సంధ్య.

''సంధ్యా'' నా పిలుపు వినిపించినా వెనుతిరగలేదు.

మళ్ళీ పిలిచా- ఒక్కసారి వెనక్కి తిరిగింది.

''హాయ్'' నవ్వు ముఖంతో చేయి పైకెత్తి చెప్పా.

''....''

ఆమె ముఖంలో ఏ విధమయిన మార్పు రాలేదు.

ఆమెకు దగ్గరగా నడిచా.

ఎందుకయినా మంచిది తనతో హాస్టలు వరకూ వెళ్ళడం మంచిదనిపించింది. ఏమీ తెలియని వాడిలా తనతో నడుస్తుంటే ''ఎక్కడికెళ్తున్నారు'' ప్రశ్నించింది.

''మీ హాస్టలు వైపే, హాస్టలుకు దగ్గరలోనే ఫ్రెండు ఉంటున్నాడు'' అని చెప్పి తనతో నడిచా.

హాస్టల్లో వందనను చూడగానే ఆమె దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. వస్తున్న కన్నీటిని ఆపుకునేందుకు ప్రయత్నిస్తూ రూంలోకి వెళ్ళిపోయింది.

వందనకు ఫోను విషయం చెప్పా. వందన కళ్ళలో నీళ్ళు తిరిగాయి. వెళ్తూ వెళ్తూ ఏదయినా అవసరమయితే ఫోను చెయ్యమని నంబరు ఇచ్చి బయలుదేరా-

★ ★ ★

ఉదయం ఎనిమిది గంటలకు వందన ఫోను చేసి సాయం చెయ్యమని అడిగింది.

పది గంటలకు ముగ్గురం హాస్పిటలుకు బయలుదేరాం.

✤

## కథానిలయం మనవి

గత ఆరేళ్లలో దాదాపు వేయిపందివి మాత్రమే కథకుల వివరాలూ వారి కథల వివరాలూ లభించాయి. ఇలా కథకుల సహకారం నెమ్మదిగా లభిస్తుండడంతో కథానిలయం తలపెట్టిన ముఖ్యమైన ప్రోజక్టులు వాయిదా పడుతున్నాయి. ఇంతవరకూ సహకరించలేకపోయిన కథకులు దయచేసి వారి చిరునామాలను క్రింది చిరునామాకి తెలియజేయకోర్తాము. ఈ విషయంలో సీనియర్ కథకులూ రచయితల సంఘాలూ పూనుకుని సహకరించవలసిందిగా అభ్యర్థన.

-కాళీపట్నం రామారావు

చిరునామా

**కథానిలయం**, విశాఖ బ్యాంక్ 'ఎ' కాలనీ, శ్రీకాకుళం-532001. ఫోన్:08942-220069